# ఓం శ్రీ సాయిరామ్

# పోడ్కాస్ట్ 233

# ప్రశాంతి సందేశ్ కి స్వాగతం.

# ప్రాపంచిక అహంకారం అంటే ఏమిటి ?

***(ఈ అంశము మీద విషయాలను ప్రొఫెసర్ అనిల్ కుమార్ గారు రచించిన సాయి కాలేజీ అనే పుస్తకం నుండి పేజీలు 194 నుండి 200 వరకు గ్రహించబడినది)***

*********

మన అందరిలో కలవరపరచే ఒక అంశం ఉంది. దాని తీవ్రత అధికంగా ఉన్నప్పుడు గుర్తించేటట్లుగా ఉంటుంది. తీవ్రత తక్కువగా ఉన్నప్పుడు గుర్తింపు తక్కువలో ఉంటుంది. అయినప్పటికీ, ఈ అంశం ఏదో విధంగా వ్యక్తంగా ఉంటుంది. మనం దానిని నిరోధించలేము. మనం దానిని ఎంత నిరోధిస్తామో, దాని ఉనికి ఇంకా బలోపేతము అవుతుంది. ఇది అంతా మన సృష్టియే, మనమే దానిని వికసించేటట్లు చేశాము.

ఇది అర్థం చేసుకోవాలంటే వివరణ అవసరం. ఒక స్నేహితుడు ఒకదానిలో అతని గదిలో దెయ్యం ఉందని చెపుతాడు. దానిలో అతని జీవితం ఒక అగ్ని పరీక్షలా తయారయ్యింది. అంతా ఆందోళన. మరియు ఆతృతతో నిరంతరం కలతలో ఉన్నాడు. అప్పుడు ఒక తెలివైన మనిషి అతనిని తన ఇబ్బందికరమైన జీవితానికి కారణం అడుగుతాడు. దానికి అతను తన గదిలో ఒక దెయ్యం ఉందని, అందుకనివిశ్రాంతి తీసుకోలేకపోతున్నానని చెపుతాడు. అప్పుడా తెలివైన మనిషి అతనిని దెయ్యం ఎక్కడ ఉందో చూపిస్తే దానిని ఆ గది నుంచి తరిమి వేస్తానని చెప్తాడు.

దీనికి అతని దగ్గర సమాధానం లేదు. కానీ అతని గదిలో దెయ్యం ఉందనే పట్టుబడ్తాడు. నిజానికి అతను ఒక లేని దెయ్యం యొక్క ప్రభావంలో ఉంటాడు. అది ఒక ఊహ మాత్రమే. అది ఒక దెయ్యం తనని ఇబ్బంది పెడ్తుందనే భ్రమ.

అలాగే మనలో లేని అంశం మనలను “అహం” అనే లేని అంశానికి బలి చేస్తుంది. అహంకారం అనేది మన కల్పన మాత్రమే . మనం దానిని కల్పన చేసి, పోషించే అంత వరకూ మనలో ఉండదు. అహంకారం నుంచి మనం ఒక వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకున్నాము. దానిని మనం ఎట్టి పరిస్థితులలో వదలడానికి ఇష్టపడము. ఎందుకంటే దానిని మనమే తయారు చేసి, దానితో తాదాత్మ్యము చెందాము. ఎవరూ అహంకారమును కొనరు. మన ప్రత్యేకత ఈ అహంకారం మీద ఆధారపడి ఉంటుంది. అందుచేత దానిని వదలడానికి ఇష్టపడము. ఆవును అది నిజంగా లేదు, కానీ మన ఊహలో మాత్రమే ఉంది.

మనం ఒక చిన్న పిల్లవాని ఉదాహరణ తీసుకొంటే, ఆ పిల్లాడిలో ఏమి అహంకారము ఉండదు. మనం ఆ పిల్లవాడిని తిడితే ఏడుస్తాడు. కానీ మళ్ళీ మన దగ్గరకు వచ్చి ఆడుకుంటాడు. అహంకారం గురించి ఎంత చెప్పినా ఆ బాలుడికి అర్థం కాదు.

మనం పెరుగుతూ ఉన్నప్పుడూ, మన తల్లిదండ్రులు మనలో అహం అనే భావనను పెంపొందించడం మొదలు పెడతారు. మనలను చదువులోను, ఆటలలోనూ ముందుగా ఉండాలని ప్రేరిపిస్తారు. మన తల్లిదండ్రులు మనం ఇతరులకన్నా వేరేగా, ప్రత్యేకంగా మరియు అసాధారణముగా ఉండాలని కోరుకుంటారు.

ఈ అభ్యాసం ఇంటి నుంచి మొదలు అవుతుంది. పిల్లలు కాలేజిలో చేరేటప్పటికి, వాళ్ళలో అహం పెరిగి ఉంటుంది. వాళ్ళు చాలా ప్రత్యేకం అని అనుకుంటారు. పదోన్నతిలో, తర్వాత సంపాదనలో, విజయవంతమైన వృత్తిలో, వారిలో అహం ఇంకా ఇంకా పెరుగుతుంది. చివరిగా అహం యొక్క ప్రతీ వ్యక్తిత్వం వారిలో చేరుతుంది. ఎందుకంటే మనమే కాలక్రమేణా వారిలో అభివృద్ధి చేశాము. ఈ పద్ధతిలో, మనలో ఉన్న సంపూర్ణ ఆనందాన్ని అనుభవించలేము.

మన అధ్యాత్మిక మార్గములో, మన మొత్తం అధ్యాత్మిక ప్రయత్నం మరియు అన్నీ విధాలా అధ్యాత్మిక అన్వేషణ ఉన్నప్పటికీ, ఈ అహం ఒక నిరోధకం అవుతుంది. అందువలన ఆనందాన్ని అనుభవించలేము. ఇక ఈ అహం ఒక ఊహ. ఇది మనం సృష్టించుకున్న ఒక కట్టు కథ. ఎవ్వరూ ఆహాన్ని కొనరు. ఇది ఎగుమతి కాదు, దిగుమతి కాదు. మనమే ఆహాన్ని తయారు చేసుకున్నది. దానిని మనం ప్రేమిస్తాము, అందుకని వదలి వేయడానికి ఇష్టపడము.

ఇప్పుడు మనం ముఖ్యమైన ప్రశ్నకు వస్తాము. అహం అంటే ఏమిటి ? మొదటిగా, మనం అర్థం చేసుకోవలసినది ఏమిటి అంటే అహం ఉన్నంత కాలము, దేవుని చేరడం అసంభవం. అహం అన్నిటికన్నా పెద్ద నిరోధకం. అది దేవునికి దగ్గరగా చెరనీయదు. రెండవది, భగవంతునితో ఉండనక్కరలేదని, ఉన్న చోటనే హాయిగా ఉన్నామని మనం తలంచవచ్చు. ఏదో చెప్పడానికి బానే ఉంటుంది. కానీ మన దుఃఖాలకు, విచారమునకు అహం కారణమని గుర్తించాలి. అహం మన జీవితాన్ని కాకుండా,భగవంతునితో మన సంబంధాన్ని కూడా దయ నీయం చేసింది.

మూడవ పాయింట్ : అహం చాలా ప్రమాదమైనది. ఎందుకంటే మానవుని యొక్క అహం ఏ స్థితికి చేరుకుందంటే, ప్రతీ వాడు అహం ప్రయాణం లో ఉన్నాడు. మానవ పరస్పర సంబంధాలలో, ప్రజలు ఇతరుల మనో బావలములతో ఆడుతున్నారు. మరియు ప్రజల మనో బావములను తారుమారు చేస్తారు.

అహంతో నిండి ఉన్న వ్యక్తిని పొగిడినప్పుడు, తనను అందరూ పొగుడుతున్నారని తలచి, ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటాడు. కాని నిజానికి, ప్రజలు వారి అహంబావాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, ఆ వ్యక్తిని పొగిడారు. అదే వ్యక్తిని గనుక విమర్శిస్తే, ఆ వ్యక్తి చాలా కలత చెందుతాడు. ఈ విధంగా ఆహాన్ని పెంచవచ్చు. క్షిణింప చేయవచ్చు.

అహం ఉన్నప్పుడూ, అవతల వ్యక్తి మనలను తనకు కావలసిన విధంగా ఆడుకోవడానికి అవకాశం ఇస్తాము. ప్రజల manage చేయగలరు లేదా తారుమారు చేయగలరు. ఈ విధంగా, వారు తమకు కావలసిన పనిని చేయించుకుంటారు. మనలో ఆనం వలన, మనం ఇతరులను వారికి కావలసిన విధంగా మనలను వాడుకునే అవకాశమును ఇస్తాము. ఇది మనం అర్థం చేసుకోవాలి.

అప్పుడప్పుడు, మనలను ఇతరులు తమ కోసం వాడుకోవడం వలన మనం నష్టపోయామని తలుస్తాము. దాని వలన మనం నొప్పి అనుభవిస్తాము. ఎందుకంటే ఇది అంతా అహం యొక్క క్రీడా. మనలో అహం లేకపోతే, ఎవరూ మనలను అవమాన పరచలేరు. పొగడనూ లేరు. ఈ రోజు అవమానం జరిగితే, రేపు తప్పకుండా గౌరవం ఉంటుందని తెలుసుకోవాలి. అందుచేత అహం లోంచి మనం వెళ్లాలి. దీని ప్రాథమిక అంశం ఏమిటి అంటే అది మన స్వంత తయారీయే మరియు అది ప్రతీ వాడు మనలను వాడుకునేటట్లు మారుస్తుంది. అహం మన జివితాన్ని యాంత్రికంగా చేస్తుంది. అహం వలన మనం జివితం యొక్క కొత్తదనమును, అందమును కోల్పోతాము. పైగా, ఒక అహంకారి ప్రతీదానిని తేలికగా తీసుకుంటాడు.

అహంతో ఉన్నవారు అధ్యాత్మిక రంగంలో కోరదగిన వారుకారు. అటువంటి వారు స్వామి కదలికలు, అంటే దర్శన సమయాలు,స్వామి ప్రయాణలలో లాంటివి విషయాల మీద వృధాగా మాటల్లో ఉంటారు. చెప్పనవసరం లేదు, అటువంటి ధోరణులు అసహ్యకరమైనవి.

అహం మనలను బానిస స్థితికి తీసుకు వస్తుంది. మన ఆహాన్ని కాపాడుకోవడానికి, మనకి తెలియకుండానే, ఇతరులకు బానిస అవుతాము. అప్పుడు మనం అందరిని సంతోష పెట్టేందుకు ప్రయత్నం ముఖ్యం అవుతుంది. అప్పుడే మన అహం భద్రంగా ఉంటుంది. ఇది మన జివితాన్ని యాంత్రికం చేస్తుంది. Robot వలె యాంత్రిక జివితం అహం యొక్క లక్షణం.

అహం యొక్క మరియొక లక్షణం పోటీ తత్వం యొక్క స్పూర్తి. పోటీ ఉన్న చోట దైవత్వం ఉండదు. పోటీ అనేది ప్రాపంచికంగా వర్తించవచ్చు. అధ్యాత్మిక జివితంలో దానికి చోటు లేదు. ఆధ్యాత్మికత మనకు ఏమి చెప్తుందంటే, ఒక్కటే ఉంది రెండోది లేనే లేదు.

"ఏకోహం బహుశ్యం , ఏకం ఏవ"

ఏకం అంటే ఒకటి, ఏవ అంటే ఒకటి మాత్రమే. రెండవది లేకుండా ఒక్కటే ఉన్నప్పుడూ, ఎవరు ఎవరితో పోటీ పడుతున్నట్లు. ఒంటరి మనిషి ఇంకొకరితో పోటీ చేయలేడు. రెండవ వాడు లేనిచో నువు ఎవరితో పోటీ చేస్తున్నట్టు? ఆధ్యాత్మికత ఏమి చెప్తుందంటే మన అందరిలోనూ ఒకే స్పూర్తి లేదా యెరుక ఉంది. మనం భగవంతుని కరుణ మూలం. భగవంతుడే మనలను అందరిని ప్రేమిస్తాడు. మనమందరమూ ఆయనకు సమానమే. ఆయనకు మనలో ప్రతీ ఒక్కరూ తెలుసు. అటువంటప్పుడు పోటీ అనే ప్రశ్న ఎక్కడ నుంచి వస్తుంది ?

ఒక భక్తుడు ఇంకో భక్తుడి కన్నా గొప్పవాడని చెప్పడానికి లేదు. అధ్యాత్మికతను తూకం వేయడానికి అధ్యాత్మిక యంత్రాంగం ఏమీ లేదు. నిజానికి భక్తిని కొలవడానికి అవకాశం లేదు.

పోటీ యొక్క స్పూర్తి అహం యొక్క లక్షణం. కొంత మంది తమకు అహంకారం లేదని అంటారు. కానీ వారే అత్యంత అహంకారం ఉన్నవారు. పోలిక మరియు పోటీ ద్వారా అహం తన వికృత రూపాన్ని పెంచుకుంటూ, తనను తాను వ్యక్తపరుస్తుంది. అహం యొక్క ఇంకొక గుణం ఏమిటి అంటే, స్వాధీనత భావం. ఈ లక్షణం అధ్యాత్మికతకు వ్యతిరేకం . ఈ భౌతిక ప్రపంచంలో అంతులేని వస్తు సంపదను పొందవచ్చు. అధికారం మరియు డబ్బు పొందవచ్చు. కాని భగవంతుని పొందలేడు. అయినా సరే, ఆహానికి, స్వాధీన భావం అనే గుణం ఉంది.

కొంత మంది తాము ప్రశాంతి నిలయానికి ఎన్ని సంవత్సరముల నుండి వస్తున్నామనే స్వాధీన భావం ఉంటుంది. అనిల్ కుమార్ గారు ఇలా చెప్తున్నారు. "నేను ఎప్పుడూ ఒకే స్థలంలో బాబా వారి దర్శనానికి కూర్చొనే వాడిని. స్వామి ఒక సారి సరి సమానముగా నన్ను ఆ స్థలమును register చేసుకున్నవా అని అడిగారు. బాబా వారి దయ ఉన్నంత వరకూ ఆ registration నా పేరు మీద ఉంటుందని చెప్పాను. స్వామి చిరునవ్వు నవ్వారు " అనుబంధం అనే స్పూర్తి ఉండడం వలన, మనం అన్నీ పొందాలని ఆశిస్తాము.

మనం భగవంతుని స్వాధీనము చేసుకోలేము. అయినా భగవంతుడు మనలను స్వాధీనము చేసుకొనిద్దాము. ఒక్క సారి భగవంతుని మనలను పట్టుకున్నప్పుడు మనం క్రిందకు పడవేయబడమని, హాయిగా ఉంటాము. మనం భగవంతుని స్వాధీనము చెయ్యాలనుకుంటే, ఆయన మనలను స్వీకరించవచ్చు. మనం భగవంతుని పట్టుకోలేకపోవచ్చు.

వచ్చే శీర్షికలో professor anil kumar గారి నుండి మరికొంత జ్ఞానాన్ని సేకరిద్దాము. అంత వరకు సెలవు.

జయ శ్రీ సాయిరాం.